GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 18-05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# రైతులు నచ్చిన మెచ్చిన చట్టం
# భూ భారత రెవెన్యూ చట్టం

- రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం
- 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి చేసిన చట్టం
- మనిషికి ఆధార్ ఎలా ఉంటుందో భూమికి భూదార్ ఉంటుంది
- మెతుకు పెట్టిన జిల్లా మెదక్ వెనుక బడి ఉందన్న ఎంపి రఘునందన్ రావు
- గత ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి రైతులను గోస పెట్టిందన్న ఎంపి
- నవపేట గ్రామం లో 1400 ఎకరాలకు పట్టాలు ఇవ్వండి ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- సర్వే నెంబర్ 382, 390 లలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించండి గ్రామస్తులు

6లో




**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 17:** రైతులు నచ్చిన మెచ్చిన చట్టం భూభారత రెవెన్యూ చట్టం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మెదక్ జిల్లా చిలప్ చెడ్ మండలం శీలం పల్లి రైతు వేదిక వద్ద భూభారతి చట్టం సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు మెదక్ ఎంపి రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర ఫిషిరిస్ చైర్మన్ మెట్టు సాయి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మినిస్టర్ గా తాను తమ స్వార్థం కోసం ఈ చట్టాన్ని చేయలేదని అన్నారు. 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న ముఖ్యమైన అంశాలను తీసుకుని వేలాదిమంది అభిప్రాయాలను తీసుకొని మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భూభారతి చట్టాన్ని అమలు చేసే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం వహించిన స్వార్థపూరితమైన ఆలోచనతో ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే



7లో

## మురికి వాడల మారిన ఫతేపూర్ ఎస్సీ వాడ

- కొత్త పని కోసం పాత మురికి నీరు పోయే దారి మూసివేత
- కనిపించని ఏ ఈ, ఇంజనీర్ల పర్యవేక్షణ
- సీసీ రోడ్లపై మురికి నీరు నిలువ






## అందాల సందడి..

గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ క్రీడా పోటీలు జరిగాయి. మార్షల్ ఆర్ట్, యోగా, బ్యాడ్మింటన్ తదితర క్రీడల్లో ప్రతిభ చాటారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్పోర్ట్స్ మీట్ పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 109 దేశాల అందాల భామలు ఇందులో పాల్గొన్నారు. కాగా, ఆదివారం సుందరీమణులు తెలంగాణ సచివాలయం, పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం సందర్శించనున్నారు. అనంతరం సాయంత్రం ట్యాంక్‌బండ్ సండే ఫండే కార్నివాల్‌లో పాల్గొని సందడి చేయనున్నారు.



## క్రాంతి నగర్ కాలనీలో సిసి రోడ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహణ

**కుత్బుల్లాపూర్ మే 17(క్రైమ్ మిర్రర్):** న్ . ఎం. సి ఒకటవ డివిజన్ లో క్రాంతి నగర్ కాలనీ లో సి సి రోడ్డు ప్రారంభోత్సవం జరిగింది ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి , గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి , వై.రాజి రెడ్డి , క్రిష్ణ రెడ్డి , మరియు కాలనీ అసోసియేషన్ నాయకులు. జి వి రెడ్డి ,నవీన్ ,రాజసుర ,బుగ్గారెడ్డి శ్రీధర్,కృష్ణ,న రసింహ,రాఘవేంద్ర రెడ్డి, కోటేశ్వర రావు,సురేష్,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేశ్వర రావు,రామస్వామి,పవ న్,వంశీ ,జైపాల్ రెడ్డి ఇంకా పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథక రక్షణకై కూలీలు సన్నద్ధం కావాలి

**జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు అంజయ్య**

**ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకున్న వ్యకాసం**

**ఈ నెల 31న మహాధర్నాల జయప్రదం చేయాలి**

**యాచారం, క్రైమ్ మిర్రర్):** ఉపాధి హామీ చట్టంలో మార్పులు ఎన్నో చేస్తూ ఉపాధి హామీ కూలీలను కేంద్ర బిజెపి ప్రభుత్వం పొమ్మనలేక పొగబెడుతూ వ్యవహరిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం నానక్ నగర్ లో ఉపాధి హామీ కూలీలు నిర్వహిస్తున్న పనుల్ని వారి సమస్యలను అంజయ్య అడిగి తెలుసుకున్నారు. కూలీలకు రెండు నెలలుగా చేసిన పనులకు డబ్బులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో లాగా ప్రతివారం డబ్బులు ఇవ్వకపోవడం, సమ్మర్ అలవెన్సులు రద్దు పే స్లిప్పులు ఇవ్వకపోవడం, పని ప్రదేశంలో కూలీలకు కనీస వసతుల్ని కల్పించకపోవడం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందనడం ఇందుకు నిదర్శనమన్నారు. రోజు కూలి రూ. 600 లు ఇవ్వడం ఏడాదిలో 210 దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునేందుకు కూలీలంతా నడుం బిగించి సన్నద్ధం కావాలని ఈ నెల 31న కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా నాయకులు బర్ల మల్లేష్, రామ్ రెడ్డి, పాపయ్య తదితరులు ఉన్నారు.



## మౌలిక వసతుల కల్పనతో కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్ (క్రైమ్ మిర్రర్):** 125 - గాజుల రామారం డివిజన్ మిథిలా నగర్ నందు 20.00 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మౌలిక వసతుల కల్పనలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించి అభివృద్ధి పరుస్తామన్నారు. మౌలిక వసతుల కల్పనతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా పనిచేస్తాం.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, శివా నాయక్, ఆసిఫ్, ప్రసాద్, నిజాంపేట్ కార్పొరేషన్ కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఠాగూర్, ప్రధాన కార్యదర్శి చెంగల్ రాయుడు, ఉపాధ్యక్షులు చంద్రమోహన్, కమిటీ సభ్యులు నరసింహ, హన్మంత్ రావు, శ్రవణ్, రామకృష్ణ, శివ, ప్రవీణ్ పోతినేని, కిషోర్, సుధాకర్, వెలగపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సైనికుల త్యాగాలను అవమానపర్చడం, రాజకీయం చేయడం బిజెపికి తగదు

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.**

**కుత్బుల్లాపూర్ (క్రైమ్ మిర్రర్):** భారతదేశ శాంతిభద్రతల కొరకు తమ ప్రాణాలను పణంగా పెట్టి కుటుంబాలకు దూరంగా ఉంటూ ఎల్లప్పుడూ దేశ సేవ కోసం పనిచేసేటువంటి దేశ సైనికులు మోడీ కాళ్ళ మొక్కాలని మధ్యప్రదేశ్ ఉపముఖ్యమంత్రి జగదీష్ వ్యాఖ్యలు చేయడానికి సిపిఐ గా ఖండిస్తున్నామని వెంటనే అతన్ని మంత్రివర్గం నుంచి తొలగించి సైనికులను అవమానపరిచినందుకు అరెస్టు చేయాలని నేడు మగ్దుమ్ నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలోఅన్నారు. బిజెపి నాయకులు నిత్యం ఏదో ఒక చోట సైనికుల త్యాగాలను అవమాన పరుస్తూ అదంతా కేవలం మోడీ చేసినట్టు ప్రచారం చేయడం సిగ్గుచేటు కరమని అలాంటప్పుడు బిజెపి నాయకులు పోయి దేశ సేవలో సైనికులుగా పనిచేయాలని అన్నారు.




**ట్రంప్ కు లొంగిపోయిన మోడీ :**

భారత్ పాక్ మధ్యల యుద్ధం తన వల్లే ఆగిందని ట్రంప్ చేసిన ప్రకటన ను మోడీ ఖండించకపోవడం, భారత్కు సుంకాలు లేని అమెరికా ఉత్పత్తులు పంపిస్తామని చెప్పడం దాన్ని కూడా మోడీ ఖండించకపోవడం, భారతదేశంలో ఆపిల్ సంస్థ పెట్టుబడులు పెట్టొద్దని ట్రంప్ హెచ్చరించడం ఆపిల్ నిర్వాహకులు వెనక్కి తగ్గడం ఇలా ట్రంప్ భారతదేశం ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లి అనేక ప్రకటనలు చేసినప్పటికీ మోడీ మాట్లాడకపోవడం చూస్తుంటే మోడీ మొత్తానికి ట్రంప్ కు లొంగిపోయినట్టు కనిపిస్తుందని దీనివల్ల భారత దేశ ఉత్పత్తులకు పరిశ్రమలకు నష్టం చేకూర్చి అంతిమంగా ఉద్యోగాలు కోల్పోయి నిరుద్యోగుల సంఖ్య పెరిగే పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి వెంటనే మోడీ తన ఆర్థిక విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం ఒక వర్గం ప్రజలకే కాకుండా యావత్ భారతదేశంలో ఉన్నటువంటి అన్ని మతాల వారికి ముఖ్యంగా హిందువుల పార్టీగా చెప్పుకునే బిజెపి హిందువులకు కూడా నష్టం చేకూరుస్తుందని కాబట్టి ప్రజలు బిజెపి చేసే రాజకీయాలను అర్థం చేసుకోవాలని అన్నారు.

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా స్పందించాలి**

కంచ గచ్చిబౌలి విషయంలో స్థానిక ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో అడవులు ప్రభుత్వ భూమి కబ్జా కు అయితుందని కాంగ్రెస్ని విమర్శిస్తున్న సందర్భంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కేవలం ప్రెస్ మీట్ పెట్టకుండా గత ప్రభుత్వ హయంలో జరిగిన భూకబ్జాలపైన కాంగ్రెస్ నాయకత్వం పోరాడాలని కేవలం ప్రెస్ మీట్ పెట్టి చేతులు దులుపుకుంటే సరిపోదని, వెంటనే స్థానిక నాయకత్వం అందరూ కలిసి గత బి ఆర్ ఎస్ హాయంలో జరిగిన అవినీతి నష్టం పైన సమగ్ర దర్యాప్తు జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## భారతమాతకు జేజేలు బంగారు భూమికి జేజేలు

**ఎల్బీనగర్ (క్రైమ్ మిర్రర్):** భారత పరాక్రమానికి ప్రతీక 'ఆపరేషన్ సిందూర్' ఆ వీరవిజయాన్ని స్మరించుకుంటూ మన సైనికుల వీరత్వాన్ని, త్యాగాన్ని మనన చేసుకుంటూ భాగ్యనగరానా సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో దేశ సైనికుల గౌరవార్థమై.. తిరంగా యాత్ర డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం, ట్యాంక్ బండ్ నుండి త్రివర్ణ పతాక శక్తిని చాటుతూ సాగుతోంది అని అన్నారు తిరంగా ర్యాలీ భద్రత బలగాలకు నైతిక స్థైర్యాన్ని ఇచ్చేందుకు నిర్వహిస్తున్న ఈ ర్యాలీలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ కే డి నగర్ చౌరస్తా వద్ద నుంచి భారతీయ జనతా పార్టీ బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు డివిజన్ మాజీ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి నాయకులు శంకరయ్య గౌడ్, రఘురాం నేత, శరత్ కుమార్, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, మహేష్ గౌడ్, మహేందర్ రెడ్డి, సుధీర్ ,కామేష్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్,నరసింహారెడ్డి,రమేష్, శ్రీనివాస్, భద్రారెడ్డి,మురళి, సురేష్ కుమార్, కళ్యాణ్, దుర్గాప్రసాద్, శశి మరియు కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులతో కలిసి తిరంగా ర్యాలీ కార్యక్రమానికి బయలుదేరడం జరిగింది అని ఈ సందర్భంగా అన్నారు



# శంషాబాద్‌లో నానో కాలేజీ అనుమతులు లేకుండా క్లాసులు

- ఫీజులు మాత్రం ఆకాశానికి
- ఎన్ఎస్‌యూఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షులు దుద్దు ప్రణయ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** అనుమతులు లేకుండా క్లాసులు, ఫీజుల మోతలు విధించి విద్యార్థులు వారి తల్లిదండ్రులపై మోతలు మోవుతున్నారని ఎన్ఎస్‌యూఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షులు దుద్దు ప్రణయ్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శంషాబాద్‌లో ఉన్న నానో జూనియర్ కాలేజీ అనుమతులు లేకుండా అనుకున్నట్లుగా క్లాసులు మొదలుపెట్టిందన్నారు. కానీ ఈ కాలేజీకి ఒక ప్రత్యేకత ఉంది అనుమతి లేకపోయినా, ఫీజులు మాత్రం హైటెక్ గా ఇప్పుడు ఈ కాలేజీ అనుమతి పొందలేదు, కానీ ఫీజుల పట్ల మాత్రం పకడ్బందీగా ముందుకు సాగుతుందన్నారు. ప్రైవేట్ జూనియర్ కాలేజీలు , అనుమతి లేకుండా కాలేజీ, హాస్టల్ ఏర్పాటు శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాలగూడా నానో జూనియర్ కాలేజ్ అనుమతులు లేకున్నా అడ్మిషన్లు స్వీకాయణ మోసపోతున విద్యార్థులు తల్లిదండ్రులు ,బోర్డ్ హాఫ్ ఇంటర్మీడియట్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మాదాపూర్ లో ఉన్న నానో జూనియర్ కాలేజ్ అనుమతి తీసుకొని శంషాబాద్ లో కాలేజీ నడపడం విడురంగా ఉందన్నారు. శంషాబాద్ నానో జూనియర్ రెసిడెన్షియల్



కాలేజ్ విద్యార్థుల కు మాదాపూర్ లో ఉన్న నానో కాలేజ్ నుండి హల్టికెట్స్ ఇవ్వడం , రాజేంద్రనగర్ నియోజకవర్గంలో విద్య ఒక వ్యాపారంగా మారిందన్నారు. తల్లిదండ్రులు కి ఉన్న బలహీనతను ఆసరాగా చేసుకుని ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారన్నారు. ఈ నానో జూనియర్ రెసిడెన్షియల్ కాలేజీ విషయం లో విద్యాశాఖ అధికారులు తక్షణమే సంధించి ఈ కాలేజ్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలన్నారు. శంషాబాద్ కొత్వాలగూడా లో నానో జూనియర్ కాలేజ్ ప్రభుత్వ అనుమతి లేకుండా కార్యకలాపాలు కొనసాగిస్తోందన్నారు. ఇది చట్ట ఉల్లంఘన, పరిశీలన తప్పిం చేసి పని చేస్తున్న సంస్థ అన్నారు. ఇది ప్రజలకు మోసపోయే వారి మధ్య నిజమైన విద్యతో సంబంధం లేకుండా నడుస్తున్నదన్నారు. ఈ కాలేజ్ అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నది, అవి ఎటువంటి విధంగాను సరియైనవి కావున్నారు. శిక్షణకు సరిపడా కాకుండా, విద్యార్థులని అసమర్ధంగా మూఢముగా వసూలు చేస్తుందన్నారు. దీన్ని నిలిపివేసే విధంగా విద్యార్థులని తప్పుగా గందరగోళానికి గురిచేస్తోందన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు..!





- బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది.
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం కేశంపేట మండల పరిధిలోని ఏక్లాస్ ఖాన్ పేట, బైర్కాన్ పల్లి, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు. గత ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన కేసీఆర్ బంగారు తెలంగాణను చేస్తానని ప్రగల్బాలు పలికి బ్రతుకుతెరువు లేని తెలంగాణను చేసి ఫామ్ హౌస్ కే పరిమితమయ్యాడని విమర్శించారు. షాద్ నగర్ నియోజకవర్గానికి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా కొనసాగిన అంజయ్య యాదవ్ తన గ్రామంలో అభివృద్ధిని మరిచి తన ఆస్తులను కూడబెట్టుకున్నారని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తన గ్రామంలో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సమకూర్చకుండా కాలయాపన చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్లాస్ ఖాన్ పెట్ గ్రామానికి 37 ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన ప్రజలకు మంజూరు చేశామన్నారు. ఇంకా విడతలవారీగా మరిన్ని ఇళ్లను అర్హులైన ప్రజలకు అందజేస్తామని హామీ ఇచ్చారు.ఎన్నికల ముందు ప్రజల మధ్యలో కూర్చుని అభివృద్ధి సంక్షేమంపై వారికి ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా హామీలను నిలబెట్టుకుంటున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గ్రామంలో మూడు కోట్ల పైబడి రుణమాఫీని రైతులకు చేశామన్నారు. పేదల కడుపు చూసే ప్రభుత్వం కాబట్టే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్న గొప్పోడు రేవంత్ రెడ్డి అని అన్నారు. విద్యార్థుల ఆత్మ బలిదానాలను చూసి చలించి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అక్రమాలకు, దుర్మార్గాలకు పాల్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై.యాదయ్య యాదవ్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, నాయకులు జగదీశ్వర్, గిరి యాదవ్, శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, రుప్లా నాయక్, రావుల పెంటయ్య, అధికారులు హౌసింగ్ పిడి చంప్లా నాయక్, తహసిల్దార్ ఆజం అలీ,ఇన్చార్జి ఎంపీడీవో కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## యువ కవుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 న తెలంగాణ యువ కెరటాలు శీర్షికతో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత అధ్యక్షతన హైదరాబాద్ తెలంగాణ సరస్వతీ పరిషత్ లో తెలంగాణ అస్తిత్వం, తాత్వికత, జీవన విధానం, చరిత్ర, భాష, సంస్కృతి, ఉద్యమం అనే అంశాల పైన నిర్వహించబోయే యువకవుల సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్ను శనివారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ లో తెలంగాణ జాగృతి దారమని గణేష్ ఆవిష్కరించారు. తెలంగాణలోని యువ కవులు మరియు కవయిత్రులు 35 ఏళ్లలోపు వయస్సున్న వారికి తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో కవితలు వినిపించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనాలి అనుకున్న యువతి, యువకులు మే 26 తేదీ లోపు తమ సమాచారాన్ని kavitha.telangana@gmail.com కి మెయిల్ చేయాలని కోరారు. ఈ కవి సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణలో తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షురాలు మేకల మంజుల శ్రీనివాస్, మహమ్మద్ షకీల్, కవులు నారాయణ, నరేష్, జాగృతి జిల్లా ముఖ్య సలహాదారు మేకల శ్రీనివాసులు, మహిళా నాయకురాలు కొప్పుల శ్రీవాణి, జాగృతి యువజన విభాగం రవి, విద్యార్థి విభాగం మహేష్, శివప్రసాద్, రాజు నాయక్, శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరిప్రియనేస్తం టీ”(తేనీరు).



**యాదాద్రి భువనగిరి,మే 17(క్రైమ్ మిర్రర్):**ప్రాంతాలకు అతీతంగా... కొత్తవారిని పరిచయం చేసే మన ఆప్తమిత్రుడు టీ..!మస్తిష్కంలోని సమస్యలతో సతమతమౌతుంటే అమ్మ చేతి స్పర్శలా మనసుకు ఉపశమనం కల్పించే మన ఆప్తమిత్రుడు టీ ..! ప్రతి విద్యార్థి కనురెప్పలపై దాడిచేస్తున్న నిద్దురను తరిమేస్తూ చదువుల్లో సహకరించు మన నేస్తం టీ ..! దేశ సరిహద్దుల్లో మంచుకొండల్లో పహారా కాస్తున్న సైనికులకు ఆపద్బాంధవుడులా నేనున్నా నంటూ వెచ్చగా గొంతులోకిజారిపోతూ... నూతనోత్తేజం అందించు మన ఆప్తమిత్రుడు టీ ..! అమీరు గరీబు అనే తారతమ్యం లేక అందరినీ ఉషోదయ వేళ పలుకరిస్తూ .. జోష్ నింపే మన అమృత నేస్తం టీ ..! పున్నమి వెన్నెల రేయిలో సన్నగా వీచే చల్లగాలిలో మదిలో మరుగున పడిన జ్ఞాపకాల మమతలను గుర్తుకు తెచ్చే మన ఆప్తమిత్రుడు టీ ..! మనం ముద్దుగా పిలుచుకునే”టీ”(తేనీరు)..మనందరికీప్రియనేస్తం.మీకు ప్రశాంతమైన, రుచికరమైన అంతర్జాతీయ టీ దినోత్సవ మే 21 శుభాకాంక్షలతో... రచన: శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి). మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్. యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. చరవాణి 9347042218.



# దళిత హక్కుల కోసం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ గారిని అడ్డుకోవడం అప్రజాస్వామికం

### యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ, నితీష్ కుమార్ దిష్టి బొమ్మ దహనం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** బీహార్ రాష్ట్రంలోని దర్భాంగాలో అంబేద్కర్ హాస్టల్ లో దళిత విద్యార్థులను కలవడానికి వెళ్లిన ఏఐసీసీ లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని బిజెపి జేడీయు ప్రభుత్వం అడ్డుకోవడానికి నిరసిస్తూ కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ దిష్టి బొమ్మ దహనం చేసి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్యామ రాజేష్, కడ్తాల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోసు రవి మాట్లాడుతూ.. బీహార్ రాష్ట్రం దర్భాంగాలో అంబేద్కర్ హాస్టల్ సందర్శనకు వెళ్లిన రాహుల్ గాంధీ అడ్డుకోవడం అప్రజాస్వామికమని అన్నారు. దేశం నలుమూలలా న్యాయం కోసం రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని, బీజేపీ జేడీయూ ప్రభుత్వం ఆయనను అడ్డుకోవడం అంటే రాజ్యాంగం పట్ల అగౌరవం చూపడమేనని అన్నారు. ఇది భారతదేశ ప్రజాస్వామ్యానికి నింద కలిగించే చర్యలని అభిప్రాయపడ్డారు. బిజెపి జెడియు ప్రభుత్వం దళితుల హక్కులను, భావ ప్రకటన స్వేచ్ఛను అణిచివేయాలని చూస్తోందని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్ రాష్ట్రంలో త్వరలోనే ఎన్నికలు జరుగుతుండడంతో ఎక్కడ ఓడిపోతామనే భయంతో, అదేవిధంగా రాహుల్ గాంధీకి దేశంలో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇలాంటి పిరికిపంద చర్యలు చేపడుతుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం భవిష్యత్తులో ఇలాంటి నియంతృత్వ పోకడలను అవలంబిస్తే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజలకు మద్దతుగా భారీ ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాను కిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఆకాష్ గౌడ్, కర్రోల రమేష్, దర్శన్, విజ్జు, మహేందర్, యశ్వంత్, శివ, శ్రీకాంత్, ప్రవీణ్ గౌడ్, మహేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో...

### గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(మాడ్గుల):** కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలంలోని ఆర్కపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆర్కపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు వైద్యుల సూచన మేరకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు రాజావర్ధన్ రెడ్డి, వెంకటయ్య, బ్రహ్మం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, జంగయ్య గుప్తా, వంశీ తదితరులు పాల్గొన్నారు..

# బీటీ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ...

### రిలే నిరాహార దీక్ష చేపట్టిన గ్రామస్తులు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(ఊరుకొండ):** డీ-59 సబ్ కెనాల్ - రాచాలపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఊరుకొండ మండలం మాదారం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు బోల్లం నరేందర్ గౌడ్ శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. బీటీ రోడ్డు మంజూరై పది నెలలు కావొస్తున్న నిర్మాణం పనులు ఇంకా ప్రారంభం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం అవసరాల కోసం ఆయా గ్రామాల ప్రజలు ఈ రహదారి కుండానే ప్రయాణిస్తుంటారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్య వైఖరితో రోడ్డు నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని నరేందర్ గౌడ్ ఆరోపించారు. మాధారం గ్రామం నుండి రాచాలపల్లి గ్రామం వరకు గల 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాధారం, గుడిగానిపల్లి పరిసర ప్రాంత ప్రజలకు ఊరుకోండ మండల ప్రాంతానికి నిత్యం రద్దీగా కొనసాగే ఈ రోడ్డు ను తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11సంవత్సరాలు గడిచిన ఊరుకొండ మండలం నూతనంగా ఏర్పడి 9 సంవత్సరాలు అయినప్పటికీ గ్రామాల్లోని ప్రజలు మండలంలోని పలు కార్యాలయాలకు ఈ రహదారి గుండా వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేనందున నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. రోడ్డు పనులను గతంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని, ప్రజా ప్రభుత్వం అని ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఈ లింక్ రోడ్డుగా ఉన్న 3 కిలో మీటర్ల బీటీ రోడ్డును పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని నరేందర్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించే వరకు దీక్షను కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదారం, రాచాలపల్లి, గుడిగానిపల్లి గ్రామాల ప్రజలు రైతులు నిరాహార దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# భూ భారతి దరఖాస్తుల వెరిఫికేషన్ ను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.





**మద్దూర్, మే 17:-** భూభారతి పైలెట్ ప్రాజెక్టు మద్దూరు మండలానికి సంబంధించిన భూ భారతి దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం మద్దూరు తహసీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న భూ సమస్యల దరఖాస్తుల వెరిఫికేషన్ ను కలెక్టర్ పర్యవేక్షించారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్టు మద్దూరు మండలంలో వచ్చిన మొత్తం దరఖాస్తుల వెరిఫికేషన్ వేగంగా చేయాలన్నారు. ఫీల్డ్ వెరిఫికేషన్, ప్రొసీడింగ్స్, ల్యాండ్ సర్వే ఎంత వరకు వచ్చిందని భూ భారతి ప్రత్యేక అధికారి యాదగిరి ని అడిగి తెలుసుకున్నారు. తిరస్కరించిన దరఖాస్తుల పై ఖచ్చితమైన స్పష్టత ఉండాలన్నారు. ఎందుకు తిరస్కరించామనే కారణాన్ని రైతులకు చెప్పాల్సిన అవసరం ఉంటుందన్నారు. నెలాఖరు నాటికి వంద శాతం దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. భూ సమస్యలకు చట్ట ప్రకారం పరిష్కారం చూపే బాధ్యత అధికారులదేనని ఆమె స్పష్టం చేశారు. విరాసత్ దరఖాస్తుల పరిష్కారానికి నిబంధనలను అనుసరించాలన్నారు. పైలెట్ మండలంలో అధికారులు భూ సమస్యలకు చూపించే పరిష్కారాలనే మళ్ళీ కొత్తగా ఎంపిక చేసే ఒక్కో పైలెట్ మండలాలలో వర్తింప చేసే అవకాశం ఉంటుందని, అందుకే ఒకటికి రెండుసార్లు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ఆర్డీఓ రామచంద్ర నాయక్, భూ భారతి ప్రత్యేక అధికారి యాదగిరి, మద్దూరు,కొత్తపల్లి, కోస్గి, తహసీల్దారులు, మహేశ్ గౌడ్,జయ రాములు, బక్క శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, రెవెన్యూ బృందం పాల్గొన్నారు.

# మద్దూర్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా



**మద్దూర్ ,మే 17:-** నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో పాత బస్టాండ్ దగ్గర శనివారం రోజు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు. కొడంగల్ యూత్ కాంగ్రెస్ నాయకుడు రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దిగజారిపోయి పోయింది అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బీహార్లో ఓ దళిత హాస్టల్ దగ్గరికి పరామర్శించడానికి వెళ్లగా బిజెపి నాయకులు రాహుల్ గాంధీ పై కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు చేతకాక జమ్మూ కాశ్మీర్లో బలగాలను తిరిగి రావాలి చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నారు చేతగాని ఈ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎందుకు ఈ సందర్భంగా ఆయన దూయపట్టారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు నరేష్ యాదవ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి: మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్

**మద్దూర్, మే 17:-** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా కురేషిలు, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, గోరక్షణ కమిటీ నాయకులతో శనివారం రోజు నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా %వా×% విజయ్ కుమార్ మాట్లాడుతూ... రాబోయే బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ముఖ్యంగా ఖురేషిలు గోవులను వధించరాదని, చిన్న ఎద్దు లను కొయ్యరాదని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ సర్టిఫైడ్ చేసిన వాటినే వధించాలని లేనీ యెడల అక్రమంగా గోవులను వధిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ యువకులు చట్టాన్ని చేతిలోకి తీసుకోరాదని ఎవరికి ఎలాంటి సమాచారం ఉన్న అక్రమ రవాణా జరుగుతున్న సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసులకు తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణా నివారణకు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని %వా×% గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ ఖురేషి లు, మజీద్ ల ఇమామ్లు, గో రక్షణ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం తో ఐద్వా మాజీ అధ్యక్షురాలు కొంపెల్లి శ్రీవేణి మృతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణ ఐద్వా మాజీ అధ్యక్షురాలు, ప్రైవేటు ఉపాధ్యాయురాలు కొంపెల్లి శ్రీవేణి (48)అకాల మరణం పట్ల మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. చిట్యాల కు చెందిన శ్రీవేణి రెండు రోజుల క్రితం అనారోగ్యం కారణంగా హైదరాబాద్ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం నాడు మృతి చెందడం విచారకరమని అన్నారు. ఆమె మరణం ఐద్వా సంఘానికి తీరని లోటని అన్నారు. ఆమె అంత్యక్రియలు శనివారం నాడు చిట్యాల లో జరుగుతాయని తెలిపారు. శ్రీవేణి కి ఇద్దరు కుమారులు, భర్త ఉన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఈనెల 25న విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9వ వార్షికోత్సవాలు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9 వ వార్షికోత్సవం ఈనెల 25న బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది అని తెలంగాణ నాలెడ్జ్ సెంటర్ రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. విశ్వకర్మ లీడర్,యంగ్ లీడర్ కేటగిరీలలో అవార్డులను ప్రధానం చేయనున్నారని అలాగే కవి విశ్వనాధుల పుష్పగిరి రచించిన గండదీపం పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ముఖ్యంగా లీడర్ అవార్డులు అందుకునే నాయకులు భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తారు దీనిలో ఎలాంటి సందేహం లేదని పేర్కొన్నారు దాదాపు ఇప్పటివరకు 14 రాష్ట్రాలలో 415 మంది విశ్వకర్మ ప్రతిభావంతులకు లీడర్లకు పురస్కారాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ బీసీ వెల్ఫేర్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మదనాచారి అలాగే ఎంతో మంది ప్రముఖులు పాల్గొంటున్నారని అన్నారు.

# కవి రచయిత నంది అవార్డు గ్రహీత బుక్కా సత్యనారాయణ కు డాక్టరేట్ ప్రధానం





**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ప్రముఖ న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ సంస్థ డాక్టర్ దోమల చెన్నారావు ఫౌండర్ అండ్ చైర్మన్ నేషనల్ ప్రెసిడెంట్ చెన్నారావు వెల్ఫేర్ సొసైటీ న్యూఢిల్లీకి చెందిన వారి ఆధ్వర్యంలో నిన్న న్యూఢిల్లీలో కళామంచి ఏసీ ఆడిటోరియం రోడ్ నెంబర్ 41 లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ కవి రచయిత సామాజిక సేవకులు నంది పురస్కార గ్రహీత బుక్కా సత్యనారాయణ ఆ వేదికపై గౌరవ డాక్టరేట్ ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు ఈ డాక్టరేట్ పురస్కారం తెలంగాణ రాష్ట్రంలో వీరి ఒక్కరికే ఈ దక్కటం ఎంతో చెప్పుకోదగ్గ విషయం. ఈ డాక్టరేట్ పురస్కారం అందుకున్న తొలి వ్యక్తిగా అరుదైన గుర్తింపును పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రపంచ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ఆలపాటి అడిషనల్ స్పీకర్ డాక్టర్ పైడి నవనీత రవీందర్ స్పీకర్ డాక్టర్ దోమల చిన్నారావు ఫౌండర్ అండ్ చైర్మన్ స్పెషల్ చీఫ్ గెస్ట్ రవికుమార్ డిప్యూటీ డైరెక్టర్ సెంట్రల్ ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ ముఖ్యఅతిథిగా విశాఖపట్నం మేయర్ మరియు కన్స్యూమర్ రైట్స్ కమిషన్ దాడి సత్యనారాయణ స్పెషల్ చీఫ్ గెస్ట్ డి నాగేశ్వరరావు ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ న్యూఢిల్లీ రహమాన్ స్పెషల్ ఇన్కమ్ టాక్స్ చీఫ్ కమిషనర్ న్యూఢిల్లీ చేతుల మీదుగా సత్యనారాయణ ఈ డాక్టరేట్ అందుకున్నారు. దోమల చెన్నారావు ఫౌండర్ అండ్ చైర్మన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆయా రంగాల్లో సేవలు అందించిన వారికి డాక్టరేట్ ప్రధానం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం నుండి ఆయా రంగాల్లో సేవలు అందించిన కవి రచయిత సామాజిక సేవకులు నంది అవార్డు గ్రహీత సత్యనారాయణ సేవలను గుర్తించి న్యూఢిల్లీకి ఆహ్వానం పంపించి పురస్కారం అందించడం జరిగిందని చైర్మన్ శ్రీ చెన్నారావు పేర్కొన్నారు. ఇలా సేవా దృక్పథం కలవారిని గౌరవించుకోవడం గొప్ప సాంప్రదాయమని పేర్కొన్నారు. బుక్క సత్యనారాయణ మట్టి మనుషుల మౌనం నివురుగప్పిన నిజం 60 ఏళ్ల సామాజిక సాహితీ ప్రస్థానం వంటి పుస్తకాలు వెలువరించి తన రచనలతో సామాజిక చైతన్యం కలిగించారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొని అప్పటి ముఖ్యమంత్రి సాహితీ పురస్కారం నగర్ పురస్కారం అందుకున్నారని వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో నిర్వహించిన 6 ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో అన్నిటిలో పాల్గొని జిల్లా స్థాయి నుండి రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదిగారు. డాక్టర్ సి నారాయణ రెడ్డి గజల్ శ్రీనివాస్ మండలి బుద్ధ ప్రసాద్ గుత్తికొండ సుబ్బారావు వంటి దేశపతి శ్రీనివాస్ సుద్దాల అశోక్ తేజ జయరాజు వంటి ప్రముఖుల సాహితీ వారసత్వంతో ఒంగోలు రాజమండ్రి విశాఖపట్నం వరంగల్ కరీంనగర్ నిజాంబాద్ సాహితీ సభల్లో కీర్తి పురస్కారాన్ని అందుకున్నారని గుర్తు చేశారు. వీరు కవిగా రచయితగా సమాజ సేవకులుగానే కాక వికాస వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మున్సిపల్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులుగా పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవ సభ్యులుగా సీనియర్ సిటిజన్ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులుగా బహుముఖ సేవలు అందిస్తున్నారని ముఖ్యులు అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో చనిపోయిన వారిని కరణం చేయుట చికిత్స పొందుతున్న వారికి అండగా ఉండి వైద్య సహాయం ఇప్పించడం కరోనా పరిస్థితిలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని మరియు అనాధలకు అన్నదానం వివిధ సేవా రంగాలలో సేవలు అందించడం మానవత్వం గల వ్యక్తిగా సమాజానికి తన సేవలు అందించి ఇప్పుడు డాక్టరేట్ అందుకోవడం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు. ఇంకా నిరుపేద అనాధలకు 65 మందికి ఎంతో ప్రయాసలతో వారికి వృద్ధాప్య వితంతు పెన్షన్లు మంజూరు చేయించారు. సత్యనారాయణ మునుముందు ఇంకా ఎన్నో పురస్కారాలు అవార్డులు అందుకోవాలని అన్నారు. వికాస వేదిక అధ్యక్షులు సాధనాల వెంకట స్వామి నాయుడు ప్రధాన కార్యదర్శి ఏజెంట్ శ్రీనివాస్ వికాస వేదిక జిల్లా కార్యవర్గం మరియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు కార్యదర్శి పగిడిపల్లి శ్రీనివాసరావు అక్షరాలతోట నిర్వాహకులు నామా పురుషోత్తం రాసమల్ల ఉపేందర్ దాసరోజు శ్రీనివాస్ కన్నెకంటి వెంకటయ్య రౌతు రవి పలువురు కవులు రచయితలు సామాజికవేత్తలు సత్యనారాయణకు గౌరవ డాక్టరేట్ రావడం ఎంతో ఆనందదాయకమని వారు ఇంకెన్నో పురస్కారాలు అందుకోవాలని అన్నారు.

## శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో గోమాత యాగశాల ప్రవేశంతో ఘనంగా ప్రారంభమైన రాజగోపురం శిఖర ప్రతిష్ట పూజలు









**క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి:** నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి 100 ఏళ్ళు అవుతున్న సందర్భంగా ఈనెల 19న సోమవారం రోజు శ్రీ తాండవ కాశి క్షేత్రం పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిజీ చేతుల మీదుగా రాజగోపురం శిఖర ప్రతిష్ట , మహా కుంభాభిషేకం సంతాన నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం యాగశాలలో గోమాత ప్రవేశంతో రాజగోపురం ప్రతిష్ట పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమైనాయి. గణపతి పూజ పుణ్యాహవాచనం దీక్షధారణం యాగశాల ప్రవేశం దేవత ఆహ్వానం అగ్ని ప్రతిష్ట గణపతి హోమం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణ లతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కార్యక్రమంలో రాజగోపురం ప్రతిష్ట దాతలు రవీంద్ర దత్త రంజిత ,జి అనిల్ కుమార్ ,రోజా వేముల తో పాటు సతీ సమేత నవగ్రహ ప్రతిష్టా దాతలు గంట ప్రవీణ్ వాసవి దంపతులు దివంగత ఆలయ చైర్మన్ బి ఎం వెంకట్రావు కుటుంబ సభ్యులు ఆలయ అధ్యక్షులు బి ఎం రాజారాం కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ నిర్వాహకులు జిఎం రమేష్, ఏ రాజు, సామల సత్యనారాయణ, గంగాధరి కృష్ణ ,ఈ గణేష్ ,విజయ్ కుమార్, సువర్ణ లక్ష్మి ,జంగిలి శివకుమార్, జంగిలి మహేశ్వరి, ఆకుల మీనా, సామల ఉమాదేవి, జగదీష్, వేదవత్, నవీన్, గంగాధరి స్నేహ, భావన, ప్రణతి, జక్కుల ప్రశాంతి, జక్కుల మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నచ్చిన మెచ్చిన చట్టం భూ భారత రెవెన్యూ చట్టం

ఈ చట్టంలో ప్రొహిబిషన్ ఏర్పాటు చేశామని అలాంటి అధికారుల మీద కఠిన చర్యలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉంటాయని మంత్రి అధికారులను హెచ్చరించారు. అధికారులు మానవతా దృక్పథంతో ఉండాలని సూచించారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ ముఖ్యం కాదు అన్నారు. రాష్ట్రంలో 32 మండలాలు భూభారత్ చట్టం తీసుకొచ్చామని జూన్ రెండు నాడు దాని ఫలితాలు ప్రజలకు అందుతాయి అన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. శనివారం సాయంత్రం వరకు రాష్ట్రంలో సుమారు 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను భూభారతి చట్టం కోసం నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జూన్ రెండో తారీఖు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ట్రైని సర్వేయర్లని నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మండలము యూనిట్ చేసి సర్వేలను ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చూస్తామన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం తరపున 256 మంది సర్వేయర్లు ఉన్నారని మరో వెయ్యి మంది సర్వేయర్లు ఉండే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు. ఆ నాటి ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా 10,956 వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు. దాని వలన గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో నివసించే భూములు ఉన్న రైతులు రెవెన్యూ అధికారులు ఇబ్బంది గురయ్యారు అన్నారు. ప్రజల కోరిక మేరకు జూన్ రెండో తారీఖున 10,956 రెవెన్యూ అధికారులను నియమించడం జరుగుతుందన్నారు. పేదవాళ్లలో బహు పేదవారికి ఇల్లు నిర్మించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మొదటి విడతగా నాలుగున్నర లక్షల ఇండ్లు ఇస్తున్నామని అందులో భాగంగా నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి వివిధ స్థాయిలో ఆగిపోయిన వాటిని ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆ శాఖ మంత్రిగా చెబుతున్నానని ఆయనస్పష్టం చేశారు.

**మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్:** అందరికీ మెతుకు పెట్టిన జిల్లా మెదక్ జిల్లా అని కొనియాడారు. కానీ మెదక్ మాత్రం ఇప్పటికీ వెనుకబడే ఉందన్నారు. గత ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి రైతులను గోస పెట్టిందని అలా ఈ ప్రభుత్వం ఉండకూడదని ఎంపీ రఘునందన్ రావు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. రెవిన్యూ పరంగా ఉమ్మడి మెదక్ జిల్లాను విభజించారని మెదక్ సిద్దిపేట సంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఎమ్మార్వో ఎంపీడీవో పోలీస్ స్టేషన్ కార్యాలయం లేవని వాటికి ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. మూడు జిల్లాల కలెక్టర్లతో సమీక్షించి ప్రభుత్వ కార్యాలయం నిర్మించేలా కృషి చేయాలి అన్నారు. ఆధార్ కార్డు ఇచ్చినట్లే రైతులకు భూభారతి చట్టంలో భూధాన్ కార్డు ఇవ్వాలని ఆలోచన మంచి పరిణామం అన్నారు. గౌతాపూర్ గ్రామంలో 10 సంవత్సరాల నుంచి రైతులకు పట్టా పాస్ బుక్కు లేక వారు పండించిన ధాన్యాన్ని కూడ వారూ అమ్ముకునే పరిస్థితిలో లేదన్నారు. వారంతా గిరిజన బిడ్డలేనని వారికి పాస్ బుక్ లు ఇప్పించి వారి సమస్యను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఇదే విషయాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కూడ మంత్రి దృష్టికి తీసుకురాగా దానికి మంత్రి స్పందిస్తూ గౌతాపూర్ రైతుల సమస్యను త్వరలోనే పరిష్కరించి పట్టా పాస్ బుక్కులు ఇంటికి వచ్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు. చిన్న చిన్న విషయాలకు రైతులు కోర్టులకు వెళ్తున్నారని దానివలన కోర్టులపై భారం పడుతుందని ఇప్పటికే దేశంలో 5 కోట్ల కేసులు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్నాయని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.


**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి:** భూభారతి చట్టంలో భాగంగా పైలెట్



ప్రాజెక్టు కింద నర్సాపూర్ నియోజకవర్గంలో చిలప్ చెడ్ మండలాన్ని ఎంపిక చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయని భావిస్తున్నాన్నారు. గతంలో ధరణిలో చాలా సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. సాదా బైనామా కింద దరఖాస్తులు పెట్టుకున్న వారికి కూడా భూభారతిలో అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. భూమి తక్కువగా ఉండి రైతులు ఎక్కువమంది ఉన్నారని అలాంటి వాటిని పరిష్కరించాలన్నారు. మెదక్ జిల్లాలో అటవీ ప్రాంతం ఎక్కువగా ఉంది కాబట్టి రెవెన్యూ ఫారెస్టు సంబంధించిన భూతాగాదాలను పరిష్కరించాలన్నారు. అలా శివ్వంపేట మండలం నవపేటకు సంబంధించి గ్రామం మొత్తం 1400 ఎకరాలు రెవెన్యూ ఫారెస్ట్ వల్ల ఒక్కరికి కూడ పట్టా సర్టిఫికెట్ ఇవ్వలేదని అన్నారు. దాని స్పెషల్ కేసు కింద తీసుకొని ఆ సమస్యను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కొంగోడు, రత్నాపూర్ గ్రామాలకు సంబంధించి పరంపోగు భూములను పరిష్కరించాలని ఆమె మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సిల్క్ సైడ్ మండలం కొత్తగా ఏర్పాటు అయిందని ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయం లేదని వాటికి నూతన భవనాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే నర్సాపూర్ లో ఆర్డీవో కార్యాలయం ఎన్ఆర్ఈజీఎస్ భవనంలో నడుస్తుందని ఆడియో కార్యాలయం మంజూరు చేయాలని మంత్రిని కోరారు. నర్సాపూర్ నియోజకవర్గంలో గతంలో నర్సాపూర్ లో నిర్మించిన 500 హత్నూరలో 140 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు చాలావరకు పెండింగ్ లో ఉన్నాయని వాటి కోసం నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అంతారం గ్రామాన్ని కౌడిపల్లి రెవెన్యూలో కలపాలని ఆమె కోరారు.

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్:** రెవెన్యూ వివాదహిత మండలం గా చిలప్ చెడ్ మండలాన్ని తీర్చిదిద్దాం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మినిస్టర్ సూచన ప్రకారం ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో 14 నాడు భూభారతి చట్టం ప్రజలకు రైతులకు అంకితం ఇవ్వడం జరిగిందని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం ప్రతి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. పాత ధరణి పోర్టల్ ఉన్న ఇబ్బందులను సరి చేసే విధంగా కొత్త భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. మండలంలో 16 రెవెన్యూ గ్రామాలను తాసిల్దార్ నేతృత్వంలోని బృందం తో పర్యటించి దరఖాస్తులు తీసుకున్నాం అని వివరించారు. ఈ రెవెన్యూ సదస్సులో సుమారుగా 1000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జూన్ రెండు నుంచి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తాం.. అని అన్నారు. అనంతరం చిలప్ చెడు మండలంలో ఉన్న ఐదు మంది రైతులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, మెదక్ ఆర్డిఓ రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి. నర్సాపూర్ తాసిల్దార్లు శ్రీనివాస్, ఆంజనేయులు, సహదేవ్ ఆర్ఐ లు శ్రీహరి, సునీల్ సింగ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించండి గ్రామస్తులు:** ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించండి అంటూ ఈ సందర్భంగా చిలప్ చెడ్ గ్రామస్తులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకవచ్చారు. చిలప్ చెడ్ మండలం ఏర్పడి 10 సంవత్సరాల కాలం పూర్తి అయిన నేటికి ప్రభుత్వ కార్యాలయాలు లేవని వాటికి అనువైన స్థలం సీలింగ్ భూమి తమ గ్రామంలోనే ఉందని మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. సర్వే నంబర్ 382, 390 లలో ప్రభుత్వ సిలింగ్ భూమి ఉందని దానిని వెంటనే సర్వే చేయించి ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని గ్రామస్తులు మంత్రిని, కలెక్టర్ ని కొరారు.





## తిరుమల వెంకన్నను దర్శించుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** తిరుమల వెంకన్నను బ్రేక్ దర్శనం చేసుకునే భక్తులకు వేసవి రద్దీ దృష్ట్యా గతంలో సిఫారసు లేఖలపై బ్రేక్ దర్శనాలను రద్దు చేసిన టిటిడి ఇప్పుడు తిరిగి పునరుద్ధరించిన సందర్భంగా టిటిడి చైర్మన్ శ్రీ బి ఆర్ నాయుడుని కలిసి ధన్యవాదాలు తెలియజేసిన చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య

## యం జేయు( తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ ) నూతన కమిటీ

- నూతన కమిటీని ఏకగ్రీవంగా
- టీయూడబ్ల్యూజే నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్ము యాదగిరి (ఎన్టీ టి వీ గిరి)

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** టీయూడబ్ల్యూజే (హెచ్-143) అనుబంధ సంఘం టి యం జేయు( తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ ) నకేరేకల్ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నాట్లు టీయూడబ్ల్యూజే నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్ము యాదగిరి (ఎన్టీ టి వీ గిరి) ఒక ప్రకటనలో తెలియ చేశారు అధ్యక్షుడు కొల్లోజు శ్రీకాంత్ (మహా న్యూస్)ఉపాధ్యక్షులు మారగోని శ్రవణ్ (ఈటీవీ) బంటు రమేష్ (మహా న్యూస్) ప్రధాన కార్యదర్శి గూడపురి లవకుశ (ఏఎన్ ఎన్ న్యూస్) కార్యదర్శులు బండారు చంద్ర శేఖర్ (ప్రైమ్ 9) కందుల వెంకట్ (సుమన్ టీవీ) కోశాధికారి దోరేపల్లి శంకర్ (టి న్యూస్)సంయుక్త కార్యదర్శులు:- అంతటి నాగరాజు (భారత్ టూ డే న్యూస్)కదిరి వీరేందర్ (ఎస్ టీవీ) ప్రచార కార్యదర్శులు గునగుంట్ల లింగ స్వామి (న్యూస్లైన్) బొస్కా వెంకట్ యాకుబ్ (4సైట్ న్యూస్)కార్యవర్గ సభ్యులు సిరిశెట్టి సంతోష్ (99టీవీ),కొమిడాల మహేందర్ రెడ్డి (ఐ న్యూస్),వెంకటేశ్వర్లు కొల్లోజు (బిగ్ టివి),హరీష్ సల్మేడ (స్టార్ 9),గౌరవ సలహాదారుడు కందిమళ్ళ గోపాల్ రెడ్డి (దిశ న్యూస్)ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు జయశంకర్, ప్రధాన కార్యదర్శి విరస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బుస్సా శ్రీనివాస్, మూడ వేణు, జిల్లా కార్యదర్శులు చిర్రబోయిన మల్లేష్, పొగుల నగేష్, రామ సాయిలు, రహీం, శంకర్ లకు నూతన అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ ,లవకుశాలు ధన్యవాదాలు తెలిపారు





# మురికి వాడల మారిన ఫతేపూర్ ఎస్సీ వాడ





**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్పల్లి మున్సిపల్ లోని ఎనిమిదవ వార్డ్ పత్తేపురం నందు నూతనంగా చేపట్టిన ఓపెన్ డ్రైనేజ్ కాలువ వలన పాత అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ యొక్క మురికి నీరు పోయే దారిని మూసివేత దానిపై కొత్తగా నిర్మించిన ఓపెన్ డ్రైనేజ్ వ్యవస్థ వలన మురికి నీరు ఎక్కడ పోకుండా అండర్ డ్రైనేజ్ మాన్యువల్ లో నుండి మురికి నీరు బయటికి రావడం వలన అక్కడ కొత్తగా నిర్మించిన ఓపెన్ డ్రైనేజ్ కాలువ గోడలకు ఆనుకొని, సీసీ రోడ్లపై నీరు మొత్తం నిలువ ఉండడం వలన ఇండ్లకు పోవడానికి దారి లేక, ఇంట్లోకి వెళ్లడం నరకంగా మారింది. ఇక్కడ కొత్తగా నిర్మించిన ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థకి ఇరువైపులా మట్టి కూడా పోయలేక విడిచి పెట్టడం ద్వారా కొన్ని మురికి పాములు వచ్చి చేరుతున్నాయి, దీని వల్లన ఇంట్లోకి వెళ్లే పరిస్థితి లేదు దారి లేక గత ఐదు రోజుల క్రితం రాత్రి సమయంలో సుదర్శన్ విద్యార్థి ఇంట్లోకి వెళ్ళేటప్పుడు చూసుకోకుండా మురికిపామును తొక్కి మూడు రోజులు సంగారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ ఉండి వచ్చినాడు, ఇంట్లోనే గోడలకు నీటి పదను రావడం వలన మురికి నీరు ఇంట్లోకి, రావడం గోడలకు నాచు పట్టడం, సీసీ రోడ్డుపై నాచుపట్టడం,మిషన్ భగీరత, నీరు కూడా లీకేజ్ అవడం ఆ నీరు ఎక్కడ పోవడానికి దారి లేక అక్కడనే నిల్వ ఉండడం వల్లన మురికి నీరుకి మిషన్ భగీరథ తోడవడంతో నీరు ఎటు వెళ్లడం లేదు ఆ పైపులైన్ యొక్క లీకేజ్ ని మూసిన ఈ పరిస్థితి తగ్గేది కానీ ఇక్కడ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు కాంట్రాక్టర్ల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తే బాగుంటుందని ఇక్కడ ప్రజలు కోరుకుంటున్నారు.

# రేవంత్ రెడ్డి కల్వకుర్తికి చేసింది ఏమీ లేదు

- కల్వకుర్తిని మరిస్తే కన్నతల్లిని మరిచినట్లే..!
- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- కల్వకుర్తి అభివృద్ధికి ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి వెంటనే నెరవేర్చాలి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కల్వకుర్తికి చేసిన అభివృద్ధి శూన్యమని, ఈ ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి గత పర్యటనలో కల్వకుర్తి అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి వెంటనే నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సూచించారు. కల్వకుర్తి పట్టణంలోని జైపాల్ యాదవ్ స్వగృహంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలానికి వస్తున్న సందర్భంగా జైపాల్ యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కల్వకుర్తి అభివృద్ధి పై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజకీయ జన్మనిచ్చింది కల్వకుర్తి ప్రాంతమని అలాంటిది ఆయన కల్వకుర్తి అభివృద్ధిని పట్టించుకోవడంలేదని జైపాల్ యాదవ్ విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కల్వకుర్తికి ఒరిగింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. నిత్యం వేల వాహనాలతో కల్వకుర్తి- శ్రీశైలం జాతీయ రహదారి రద్దీగా మారిందని, దీంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రజలు ప్రాణాలు పోగొట్టుకునే దుస్థితి నెలకొందని జయపాల్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి కల్వకుర్తి- శ్రీశైలం ప్రధాన రహదారిని ఆరు లైన్ల రహదారిగా మార్చాలని జయపాల్ యాదవ్ సూచించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి రైతన్నలకు అండగా నిలిచారని అలాంటిది కల్వకుర్తి ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కొడంగల్, నారాయణపేట ప్రాంతాలకు అభివృద్ధి కోసం నాలుగు వేల కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి అభివృద్ధికి ఎందుకు నిధులు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నీరుగాడ్చిందని జైపాల్ యాదవ్ అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎన్నో విద్యాలయాలు, మోడల్ కళాశాలలు, మైనారిటీ కళాశాలలు ఏర్పాటు చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని జైపాల్ యాదవ్ కొనియాడారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కల్వకుర్తి ప్రత్యేక శ్రద్ధ చూపి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందాలని జైపాల్ యాదవ్ సూచించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షాహిద్, కల్వకుర్తి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు జంగయ్య, బన్నె శ్రీధర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ సభ్యులు.

- మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది.
- ఇలాంటి సంఘటనలు శంకర్పల్లిలో ఎక్కడ జరిగిన సేవా ఫౌండేషన్ కి తెలుపగలరు
- మొబైల్ నెంబర్ 9440016988



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో గత వారం రోజులుగా ఓ మహిళ అర్ధనగ్నంతో పట్టణంలో తిరుగుతూ ఉంది. కాగా ఈ విషయం తెలుసుకున్న శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ సభ్యుడు రామ్ రెడ్డి అర్ధనగ్నంగా తిరుగుతున్న మహిళలను చూసి చలించిపోయాడు. వెంటనే అతడు సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ కు ఈ విషయం తెలపడంతో ఆయన శనివారం శంకర్ పల్లి మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్ కు ఈ విషయం తెలిపారు . వెంటనే అధికారి తమ పారిశుద్ధ్య సిబ్బందితో అర్ధ నగ్నంగా తిరుగుతున్న మహిళలకు స్నానం చేయించి చీర కట్టించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు సమాజం లో ఎక్కడ జరిగిన మానవతా హృదయంతో అందరూ సహకరించి ఆదుకోవాలని అన్నారు. ఈ సంఘటనకు వెంటనే స్పందించిన మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, మున్సిపల్ పారిశుద్ధ్య మహిళ లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ సభ్యులు కరాటే రవీందర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు బడికి వెళ్లే లోపు మా గ్రామానికి బస్సు కావాలి

- రోడ్డు బాగు చేస్తే బస్సు పంపిస్తాము అన్న ఆర్టీసీ అధికారులు.
- మరమ్మత్తులు వెంటనే చేయాలన్న మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పెంటయ్య.

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మండలంలోని పర్వేద, సంకేపల్లి,అంతప్ప గూడెం మీదుగా తంగడిపల్లికి వెళ్లే రోడ్డు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇరుకైన ఈ మార్గంలో బస్సులు నడపాలి అంటే బస్సు డ్రైవర్లు భయపడుతున్నారు. ఈ గ్రామ ప్రజలకు ఆర్టీసీ ప్రయాణం మూడు రోజుల ముచ్చటగానే తయారయ్యింది. పోరాడి తెప్పించుకున్న బస్సు రోడ్డు బాగోలేదు అని ఆపివేయడం జరిగింది.బస్సును పంపిస్తాము కానీ రోడ్డు బాగు చేయించుకోండి అని ఆర్టీసీ అధికారులు చెబుతున్న ఈ గ్రామాలలో ఉన్న నాయకులు గాని అధికారులు గానీ పట్టించుకోకపోవడం ఈ గ్రామ ప్రజల దురదృష్టకరం. బస్సు అందుబాటులో లేక ఈ గ్రామ ప్రజల కష్టాలు వర్ణనాతీతం. చాలా సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు చెడిపోయి గుంతలుగా మారింది. అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపులా పోదలు పెరిగి ఎదురుగా వచ్చే వాహనం కనిపించకుండా తయారయ్యింది. దారికి ఇరువైపులా దట్టంగా పెరిగిపోయిన ముళ్ళ పొదలు, చెట్ల కొమ్మలు గీసుకుపోవడంతోబస్సు బాడీ కి గీతలు పడుతున్నాయి అని గీతలు పడడంతో ఈ విషయాన్ని డ్రైవర్ కండక్టర్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి బస్సును ఆపి వేయించారు. అంతే కాకుండా రోడ్డు ఇరుకుగా ఉండడంతో వాహనాలకు సైడ్ ఇవ్వలేని పరిస్థితిలో బస్సు స్తంభించిపోవాల్సి వస్తోంది. ముఖ్యంగా బస్సు ఎదురుగా బైక్, కారు వచ్చినా ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితులు ఎదురవుతున్నాయి.ఈ రోడ్డు మార్గాన్ని ఆధారం చేసుకొని దాదాపు పది గ్రామాల ప్రజలు తన రోజువారీ అవసరాలకు ప్రయాణిస్తున్నారు. విద్యార్థులు



పాఠశాలలకు, రైతులు పంటల కోసం మార్కెటికి, మహిళలు వైద్య సేవల కోసం ఈ మార్గం పైనే ఆధారపడుతున్నారు. ఇంత ముఖ్యమైన రోడ్డు ఈ స్థితిలో ఉండడం బాధాకరమని వివిధ గ్రామాల ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పెంటయ్య మాట్లాడుతూ, “ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలకు బస్సు వచ్చిందని ఆనందించాం. కానీ రోడ్డు బాగాలేక బస్సులు నిలిపివేయడం చాలా బాధాకరం అని, ఇన్ని సంవత్సరాలుగా డిప్పోల చుట్టూ తిరిగిన శ్రమ వృథా అయిందని, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు మళ్లీ కాలినడకే నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని రహదారి కి ఇరువైపులా ఉన్నముళ్ళపొదలు, చెట్ల కొమ్మలు తొలగించి బస్సు వెళ్లడానికి అనుకూలంగా రోడ్డును మరమ్మతులు చేయాలి అని శంకర్ పల్లి పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పెంటయ్య కోరారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు

- 19.16 లక్షల విలువైన 73 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో 19.16 లక్షల విలువైన 73 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు తీవ్రంగా నిరాశకు గురవుతున్నారు ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించారని ఆరోపించారు. సీఎంఆర్ఎఫ్ పై అనేక పరిమితులు విధించి సహాయాన్ని ప్రజలకు అందకుండా చేసిన కాంగ్రెస్ పాలన ఇప్పుడు బహిరంగంగా తెలుస్తోంది.బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేసింది మరియు రానున్న రోజుల్లో కూడా పనిచేస్తుంది అని ఎమ్మెల్సీ వివరించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో వైద్య సేవలు ఖరీదైనవిగా మారడంతో సామాన్య ప్రజలు చికిత్స పొందలేక తీవ్ర కష్టాలు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించి ప్రజలను తీవ్ర సమస్యలకు గురిచేయడం తప్ప అభివృద్ధికి దారి తీసే చర్యలు ఏవీ చేపట్టలేదని ఎమ్మెల్సీ తాతా మధు విమర్శించారు.ప్రభుత్వ సహాయం ప్రజలకు చేరాలంటే, సమర్థవంతమైన నాయకత్వం అవసరమని ఇది కాంగ్రెస్ పార్టీ లో కనిపించలేదని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం




మాత్రం ప్రజల అవసరాలను గుర్తించి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా వారికి అండగా నిలిచింది అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం మైనార్టీ నాయకులు షేక్ తాజుద్దీన్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకటరావు వాచేపల్లి లక్ష్మారెడ్డి భాషబోయిన వీరన్న కారుమూరి వెంకటేశ్వరరావు రావూరి శ్రీనివాసరావు సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మహేష్ కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్ నాయకులు పోట్ల శ్రీనివాసరావు ధనాల శ్రీకాంత్ పోట్ల ప్రసాద్ ప్రదీప్ మహమ్మద్ రఫీ ధర్మ ఇటికల శ్రీను తాతా ప్రసాద్ అశోక్ లింగనబోయిన సతీష్ పేరం వెంకటేశ్వర్లు చామకూరి రాజు ఇతర ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## శభాష్ మర్రిగూడ పోలీస్..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** పోలీసులు లాఅండ్ఆర్డర్లోనే కాదు, సమాజ సేవలో కూడా ముందున్నారని నిరూపించారు మర్రిగూడ పోలీసులు.. మండలంలోని శివన్నగూడెం వెళ్లేదారిలో, శుక్రవారం రాత్రి కురిసిన ఈదురు గాలుల కారణంగా, రోడ్డుకు సగభాగం వరకు చెట్టు కూలిపోయింది.. బాటసారులు, వాహనదారులు ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు, పక్కనుండి వెళుతున్నారే తప్ప, ఏ ఒక్కరు కూడా చెట్టును తొలగించే ప్రయత్నం చెయ్యలేదు.. అటుగా పెట్రోలింగ్ చేస్తూ వెళ్తున్న పోలీసులు, రోడ్డుపై ప్రమాదంగా పడివున్న చెట్టును చూసారు.. రోడ్డుపై వాహనదారులకు ఇబ్బందిగా మారిన ఆ చెట్టును కానిస్టేబుల్ రవి, వినిత్ లు కలిసి చెట్టును తొలగించారు.. పోలీసులు చేస్తున్న పనులను చూసిన, బాటసారులు కూడా వారికి సహాయపడ్డారు.. లాఅండ్ఆర్డర్ కే కాదు, సమాజ సేవకు సైతం పోలీసులు పని చేస్తారన్న విషయం మర్రిగూడ పోలీసులను చూస్తే తెలుస్తుంది.. పోలీసులు చేసిన పనిని మండల ప్రజలు కొనియాడారు..

